18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
8 జనవరి 2025 | బుధవారం | పేజీలు : 9

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినితో వెట్టి చాకిరి

బషీరాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 07):
బషీరాబాద్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ ముందు ప్రాథమిక పాఠశాలలో ఓ విద్యార్థిని చేత ఉదయం పూట పాఠశాల ఆవరణలో చీపురుతో చెత్తను ఊడిపిస్తున్నారని స్థానికులు తెలిపారు.పాఠశాలకు విద్యార్థిని, విద్యార్థుల ను చదువుకోవడం కోసం పంపిస్తే ఇలాంటి పనులను చేపియ్యడం ఎంతవరకు న్యాయం అని ఇలాంటి వారి పైన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు. ఇది ఇలా ఉండగా సీఎం సొంత జిల్లాలో ఇలాంటి సంఘటన జరగడం చర్చనీయాంశంగా మారింది.



# అమాయకుడిని కాదు.. అసాధ్యుడిని

- పేదరికంలో పుట్టి పెరిగాను చదువుకొని బాగుపడ
- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి
- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(జనవరి 07): గత పదేళ్ల మాదిరిగా నియంతృత్వ పాలన లేకుండా స్వేచ్ఛ వాయువుల మధ్య ప్రజలు ఉండాలని భావించి కార్యక్రమాలు చేసుకుంటూ పోతుంటే కొంతమంది ఓర్వలేక ఎమ్మెల్యే అమాయకుడని అంటున్నారని కానీ నేను అమాయకుడిని కాదు.. అసాధ్యుడినని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శకులకు చురకలు అంటించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛందంగా మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం అలమటించవద్దనే ఆశయంతో 60 రోజుల పాటు నిత్యం 600 మంది విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేదరికంలో పుట్టి ఎన్నో కష్టాలు అనుభవించానని, చదువు కోసం కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రయాణం చేసి చదువుకున్నాను కాబట్టే సమాజంలో తనకు ఒక గుర్తింపు వచ్చిందన్నారు. ప్రతి విద్యార్థి పేదరికాన్ని ఆలోచించకుండా కష్టపడి

మిగతా 2లో



విద్యార్థుతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్



## నిధులు కేంద్రానివి గొప్పలు రాష్ట్రానివా..?

- గ్రామాల అభివృద్ధి ప్రధాని మోడీ లక్ష్యం
- పాలమూరు ఎంపీ డీకే అరుణ

**కొడంగల్, జనవరి 7 (మేజర్ న్యూస్):** నిధులు కేంద్రానివి..గొప్పలు రాష్ట్రానివా..? అని పాలమూర్ ఎంపీ డీకే.అరుణ అన్నారు. మంగళవారం కొడంగల్ మున్సిపాలిటీలో అమృత్ 2 పథకం కింద మంజూరైన రూ.4.50 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ డీకే.అరుణ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యం అన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూర్ చేస్తుందన్రాఉ. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇందిరమ్మ ఇళ్లకు మళ్లిస్తుందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కేంద్ర ప్రభుత్వ నిధులు వాడుకుంటే ఊరుకునేది లేదన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూర్ చేస్తే గ్రామాల్లో ఇళ్లు తామే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఇందరమ్మ ఇళ్ల కమిటీలో అన్నీ పార్టీల వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి దశల వారీగా ఇళ్లు మంజూర్ చేయాలన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలు లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలన్నారు. అన్నీ వర్గాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పార్లమెంట్ పరిధిలో నారాయణపేట్‌లో ఇదే స్కీం కింద అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొడంగల్ నియోజక వర్గంలో మొత్తం రూ.17 కోట్ల నిధులతో పనులు

మిగతా 3లో



తుక్కుగూడలో హోటల్స్‌ను తనిఖీ చేస్తున్న కమీషనర్ వాణి

## హెూటల్స్‌ను తనిఖీ చేసిన కమిషనర్ వాణి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి7): తుక్కుగూడ పురపాలక సంఘం కేంద్రంలో మంగళవారం శ్రీశైలం హైవేపై నిర్వహిస్తున్న హోటల్స్‌ను మున్సిపల్ కమీషనర్ వాణీ ఆకస్మిక తనఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హోటల్స్‌లో పరిశుభ్రత పాటించని, వృత్తి వ్యాపార లైసన్సు, లేబర్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ లేకుండా, ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచి

మిగతా 2లో

## బడుగుల గొంతుక సూర్య దినపత్రిక
## పామేన భీమ్ భరత్



మొయినాబాద్ మేజర్ న్యూస్...: సూర్య దినపత్రిక 17 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో బడుగు బలహీన వర్గాల గొంతుకై ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కొనసాగుతుందని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు మంగళవారం సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీలో భాగంగా మొయినాబాద్ మండల సూర్య దినపత్రిక ప్రతినిధితో పామెన భీమ్ భరత్ మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మని మానయ్య మాట్లాడుతూ గత 17 సంవత్సరాల సుదీర్ఘకాలంగా సూర్య దినపత్రిక బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తూ సమాజ శ్రేయస్సు కొరకు ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తుందన్నారు అందుకు సూర్య దినపత్రిక యాజమాన్యా నికి ఆయన ధన్యవాదాలు తెలిపారు ఇదేవిధంగా ఇకముందు కూడా అదే విధంగా ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రికగా కొనసాగాలని వారు ఆకాంక్షిం చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధనకు ప్రాధాన్యత కల్పించాలి...

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07): ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధనకు ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాలల్లో ఆంగ్లాన్ని సులభతరంగా విద్యా బోధన చేయడంపై మండల విద్యాధికారులు, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు సులభతరంగా అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు ఉంటారు కాబట్టి ఆంగ్ల భాషకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యాబోధన చేయాలని సూచించారు. పాఠశాలల్లో ప్రోజెక్టర్ల ద్వారా ఇంగ్లీష్ సినిమాలు చూయించడం వల్ల కూడా ఆంగ్లంలో ప్రావీణ్యత సాధించవచ్చునని ఆయన తెలిపారు. ఇంగ్లీష్ భోధన చేసేందుకు వీలుగా ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. డిసెంబర్ మాసం లోపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీషులో నైపుణ్యాన్ని పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కంప్యూటర్లు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఇఓ రేణుకా దేవి, వయోజన విద్య అధికారి శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మహబూబా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవేను రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సాకిబండతాండవాసులు, రైతులు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 07): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా తమకున్న కొద్దిపాటి భూములు కోల్పోయి మా కుటుంబాలు రోడ్డుపడతాయని ఆమనగల్లు మున్సిపాలిటి 3వ వార్డు పరిధిలోని సాకిబండ తాండ వాసులు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విన్నపించారు. తమ కుటుంబాలను నిర్వాసితులను చేసే గ్రీన్ ఫీల్డ్ హైవెను ప్రభుత్వం రద్దు చేయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు కల్వకుర్తి క్యాంప్ కార్యాలయంలో రైతుల వినతికి స్పందించిన ఎమ్మెల్యే గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు సంబంధించి సంబంధిత అధికారులు, రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా తనంతు ప్రయత్నం చేస్తానని రైతులకు భరోసా ఇచ్చినట్లు తాండవాసులు తెలిపారు. దీంతో సాకిబండతాండ రైతులు, తాండవాసులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి వెనుతిరగడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేకు విన్నపించినవారిలో తాండవాసులు, రైతులు పాండు, రాజా, రవిరాథోడ్, బాలు, గోపి, నార్యా, జైపాల్, దేవెందర్, మహేష్, మణిపాల్ తదితరులు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

# జంగుతాండలో భక్తిశ్రద్ధలతో సోమసాత్ బాపు భోగ్ బండార్



భోగ్ బండార్ కార్యక్రమంలో పూజారీ, నాయకులు, తాండవాసులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): మాడ్గుల మండలం జర్పులతాండ గ్రామపంచాయతి పరిధిలోని జంగుతాండలో మంగళవారం సోమసాత్ బాపు భోగ్ బండార్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్ నాయక్, తాండవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సోమసాత్ బాపు ఆలయ పూజారి సీతారాం బావోజీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు విజయ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలని సోమసాత్ బాపు భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తాండవాసులు సేవనాయక్, వెంకట్‌రామ్, లక్ష్మనాయక్, రాగ్యానాయక్, గోపినాయక్, లచ్చిరాంనాయక్, రూప్లనాయక్, పాండునాయక్, జాన్యానాయక్, గోల్యానాయక్, లోక్యానాయక్, లింబుడు నాయక్, బోడ్యానాయక్, రాములు నాయక్, బిక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోండి

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్(జనవరి 07): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై గంతల నాగరాజు, బూర్గుల రమేష్ అనే వ్యక్తులు సమాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కావాలనే ఎమ్మెల్యే గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగా మీడియా ముసుగులో నకిలీ విలేకరులుగా అవతారమెత్తి రాతలు రాస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ సీఐ విజయ్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

# మాట ఇచ్చినట్లుగానే అరుణోదయ కాలనీ పార్కును అందుబాటులోకి తెచ్చాం

## ● కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 07) : మాట ఇచ్చినట్లుగానే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు అరుణోదయ కాలనీ పార్కును అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా పార్కును ప్రారంభించుకోవడం జరిగిందని వివరించారు. వార్డులో నెలకొన్న అన్ని సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.

# నేడు చేవెళ్లకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాక

## –మంత్రి చేతుల మీదుగా రోడ్డు ప్రారంభం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి7) : చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల- రావులపల్లి-మేడిపల్లి గ్రామాలకు రూ. 24కోట్లతో మంజూరైన బీటీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటలకు జిల్లా ఇంచార్జ్ మంత్రి డి.శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి ప్రారంభించనున్నారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జీటీఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి7) :
జీటీఏ నూతన సంవత్సర జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో జీటీఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా మహిళా కార్యదర్శి సునీత, అర్గనైజింగ్ సెక్రటరీ వీరన్న, జిల్లా బాధ్యులు వెంకటరమణ, నాయకులు బల్వంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

## – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



బాధితుడికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 07): అనారోగ్యం బారినపడి ఆర్థిక ఇబ్బందులతో ఆధునిక వైద్యానికి నోచుకోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల పేదలకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన మెండే శ్రీనుకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం బాధితునికి ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మండల మాజీ వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమాయకుడిని కాదు.. అసాధ్యుడిని

మొదటిపేజీ తరువాయి...

లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. మంచిగా చదివే విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు, ఆకతాయి పనులకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. విద్య, వైద్యం ప్రధానంగా పేదలకు అందాలనే ఉద్దేశంతో తాను ముందుకు పోతున్నట్లు ప్రతి విద్యార్థి రానున్న పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి చూపాలన్నారు. ఇంటర్మీడియట్ దశ విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమైందని, ఇక్కడ ఏ పొరపాటు చేసినా భవిష్యత్తు నాశనం చేసుకున్నవారవుతారని అన్నారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పి.రఘు, కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, కందివనం సూర్యప్రకాష్, అగ్గనూరు బస్వం, కరుణాకర్, సుదర్శన్ గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, ఎం.డి.ఇబ్రహీం, ముబారక్, తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్స్‌ను తనిఖీ చేసిన కమిషనర్ వాణి

మొదటిపేజీ తరువాయి... వాడుతూ కనీస పారిశుధ్యం పాటించకుండ నిర్వహిస్తున్న హోటల్ యజమానులకు నోటిసు జారీ చేస్తూ, హోటల్స్‌కి రూపాయలు 5,000/- జరిమాన విధించనైనది. హోటల్ యాజమాన్యం డొమస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తిసుకోనబడునని, కనీస పారిశుధ్యం పాటించనందున వారికీ 24 గంటలలో శుభ్రం చేసుకోవాలని సూచించనైనది. ప్రతి హోటల్ యజమానులు తమ హోటల్ ఆవరణలో శుభ్రతనీగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాల పరిశుభ్ర పాటించాలని యజమానులకు సూచించనైనది లేనిచో జరిమాన విధించి లైసన్సు రద్దు చేయబడును అని తెలియజేయనైనది. ఈ కార్యక్రమం లో మేనేజర్ పర్వతాలు ఐ.మల్లేష్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

## చుట్టిన చైర్‌పర్సన్ హేమలతరాజుగౌడ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్(జనవరి 7): తుక్కుగూడ మున్సిపాలిటీ 8వ వార్డు మంఖాల్‌లో మంగళవారం కౌన్సిలర్ బాకీ విలాస్‌తో కలసి సీసీ రోడ్డు పనులను చైర్‌పర్సన్ బరిగెల హేమలతరాజుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని అన్నివార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేంద్రానివి గొప్పలు రాష్ట్రానివా..?

మొదటిపేజీ తరువాయి...

ప్రారంభించడం సంతోషదా యకంగా ఉందన్నారు. ప్రతీ ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యమని, అమృత్ స్కీం కింద మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మైనారిటీ మహిళల సాధికారత కోసం ఉచిత గృహ కుట్టు మిషన్లు : కే. వీణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07): తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద అర్హులైన నిరుద్యోగ మహిళలకు ఉచిత గృహ కుట్టు మిషన్లను అందజేస్తోందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కే. వీణ తెలిపారు. ఈ పథకం క్రైస్తవ మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనకు మరియు సామాజిక స్థిరత్వానికి తోడ్పడడమే లక్ష్యమని ఆమె వివరించారు. దరఖాస్తుదారులు igobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్లు జనవరి 6 నుండి 20 సాయంత్రం 5:00 వరకు అందుబాటులో ఉంటాయని ఆమె పేర్కొన్నారు. అర్హతలుగా 18-55 సంవత్సరాల వయస్సు కలిగినవారు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షల లోపు లేదా పట్టణ ప్రాంతాల్లో రూ. 2.00 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉండే నిరుపేద మహిళలు దరఖాస్తు చేయవచ్చని వివరించారు. టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల హార్డ్ కాపీలు జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 9985145442 లేదా 9492037940 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్

బొంరాస్‌పేట్, జనవరి 7 (మేజర్‌న్యూస్):

పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలోని నాందర్‌పూర్ గ్రామానికి చెందిన వడ్ల రాజుకు సీఎం సహాయ నిధి చెక్కును అందించారు. ఆపద సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, నాయకులు కిష్టప్ప, మహేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సీడి కింద ఫాస్పేట్ ఎలుబులైసింగ్ బ్యాక్టీరియా ప్యాకెట్లు



బొంరాస్‌పేట్, జనవరి 7 (మేజర్ న్యూస్):

బొంరాస్‌పేట్, దుద్యాల మండల కేంద్రాల్లో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా సబ్సీడి కింద ఫాస్పేట్ సాలుబులైసింగ్ బ్యాక్టీరియా ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి తులసి తెలిపారు. మంగళవారం పలువురు రైతులకు ఒక్కోక్క ప్యాకెట్ 50 శాతం సబ్సీడి కింద రూ. 20కు అందించారు. అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను అందించి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంపై దాడికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలి

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్



రమేష్ కుమార్



రాజేందర్ గౌడ్

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 07):

బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ మూకలు దాడిపట్ల బిజెపి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఈ దాడికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలని మంగళవారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్,మండల అధ్యక్షుడు రమేష్ఒక ప్రకటన లో తెలిపారు. కార్యాలయాలపై రాళ్ళు,కోడిగుడ్లు వేయడాలు ప్రజాస్వామ్యంలో ఇది సమంజసం కాదని చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూర్ఖత్వం చర్య అని కాంగ్రెస్ పార్టీ మూకలను హెచ్చరించారు. ఎవరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని, అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించవచ్చు, అంతేకానీ రాష్ట్రంలో అధికారం చేతిలో ఉంది అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడం ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు. కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ మూకలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఉపాధిహామీలో చేపడుతున్న నర్సరీలను సంరక్షించాలి : డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్



నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్

బొంరాస్‌పేట్, జనవరి 7 (మేజర్‌న్యూస్): జాతీయ ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న నర్సరీలను సంరక్షించాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం ఆయన బొంరాస్‌పేట్ మండలంలో పర్యటించి నర్సరీలను పరిశీలించారు. అనంతరం సెర్ప్, ఉపాధిహామీ సిబ్బందితో బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. కూలీలకు పని చూయించే బాధ్యత సిబ్బంది తీసుకోవాలని తెలిపారు. నర్సరీల్లో ప్రతీ మొక్కను సంరక్షిస్తూ కూలీలు సక్రమంగా పనులు సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. కూలీలకు పని ప్రదేశాల్లో అన్నీ సౌకర్యాలను కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో వెంకన్‌గౌడ్, ఉపాధిహామీ, సెర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిబూబ్‌సుభానీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



కొడంగల్, జనవరి 7 (మేజర్‌న్యూస్): అజ్మీర్ షరీఫ్ ఉర్సు సందర్భంగా మంగళవారం కొడంగల్ పట్టణంలోని మహిబూబ్‌సుభానీ దర్గాలో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ 813 ఉర్సు సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఖీర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ కరీం అష్రఫీ, ఆదిల్, సయ్యద్ ఖైరత్ అలీ ఖాద్రి, ఆసిఫ్‌ఖాన్, ఎస్ఎస్‌కే.నయీమ్, ఇసాక్‌పాష, షాకీర్ ఖాద్రి, అబ్దుల్ జబ్బార్, ఎస్ఎస్‌కే. సలీం, సర్తజ్, అహ్మద్‌ఖాన్, అర్షద్ అలీ ఖాద్రి, షాకీర్ ఖాద్రి, అబ్దుల్ ఖాదర్, రహమత్‌ఖాన్, ఖదీర్, సలీం, రహీం, అజహర్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దులూర్ గ్రామంలో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

వికారాబాద్, మేజర్‌న్యూస్(జనవరి 07): వికారాబాద్‌మండల పరిధిలోని సిద్దులూర్ గ్రామంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం... ఎంకేపల్లి గోపాల్ తండ్రి కీర్తిశేషులు అడివయ్య (52) సోమవారం అంజదా 06:30 గంటల సమయంలో కుడి వైపు గదవకు బలమైన రక్తగాయము, తనకు కలిగిన గాయాల వల్ల రక్తం కారుతూ చనిపోయి ఉన్నాడని. ఈ విషయం తన రెండవ తమ్ముడైన రామస్వామి ద్వారా తెలిసిందని తన తమ్ముడు గోపాల్ చనిపోవడానికి గోపాల్ కొడుకు శ్రావణ్ కుమార్ మరియు భార్య సువర్ణలపై అనుమానం ఉన్నదని ఫిర్యాదు ఇవ్వగా వెంటనే వికారాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## యువత క్రీడల్లో రాణించాలి



క్రీడలు ప్రారంభిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 07):

యువత క్రీడల్లో రాణించాలని పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కనకం మొగులయ్య, ఏఎంసీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి లు, పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవేల్కిచర్ల గ్రామంలో కీర్తిశేషులు బాల్రెడ్డి, లక్ష్మారెడ్డి స్మారకార్థం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించడం అభిన ందనీయమన్నారు, క్రీడాల వల్ల ఆరోగ్యంతో పాటు స్నేహభావం పొందుతుందని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలుక యువజన నాయకులు కుమ్మరి స్వామి, క్రీడాకారులు, యువజన సంఘాలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులపై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు చర్యలు

### బిఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమోళ్ల కృష్ణయ్య



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 07): కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయి స్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నా డని, ఇలా అయితే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభ రాష్ట్రంగా రాష్ట్రంగా, కక్ష సాధింపుల రాష్ట్రంగా, తెలంగాణ రాష్ట్రం తయారవుతుందని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టైగర్ భూ మోల్ల కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్‌లో అవినీతి జరగలేదని, కేటీఆర్ మొత్తుకుంటున్న, ఎలాగైనా కేటీఆర్ నీ జైలుకు పంపాలననే, కక్షసాధింపు చర్యల్లో భాగంగానే రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఉన్నదని విమర్శించారు. స్వతంత్ర సంవత్సలైన ౦అః నీ,ఇఆ లను, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లాగే, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కుడా వాడుకుంటు న్నారని, విమర్శించారు. గతంలో కేటీఆర్ నీ వల్ల బావ గారి ఇల్లు దవత్‌లో, లగచర్ల రైతుల కేసులో, ఇరికించడనికి ప్రయత్నం చేసినప్పటికీ, రేవంత్ రెడ్డి నవ్వుల పాలు కావడం జరిగిందని ఎద్దేవా చేశారు.

# నకిలీ రిపోర్టర్ల భరతం పడతాం

- క్యాంపు కార్యాలయంపై తప్పుడు వార్తలు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఫైర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్(జనవరి 07): ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై తప్పుడు విషయాలను ప్రచారం చేస్తూ మీడియా ముసుగు తొడిగిన నకిలీ విలేకరుల భరతం పడతామని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోషల్ మీడియాలో ఎమ్మెల్యే, క్యాంపు కార్యాలయం, మీడియాపై తప్పుడు రాతలు రాసిన ఇద్దరు నకిలీ రిపోర్టర్ల విషయమై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముసుగులో అరాచకాలు సృష్టిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టుల అవతారమెత్తి చెలామని అవుతున్న వారిద్దరి సంగతిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కార్యక్రమాలు జరుగుతాయని, వాటిని ప్రజలకు అందించే క్రమంలో మీడియా అక్కడే ఉంటుందన్నారు. దీనిని జీర్ణించుకోలేని కొందరు ఆకతాయిలు ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తామంటూ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ ఏం జరుగుతుందో మీడియా గమనిస్తుందని, మీడియాకు అన్ని హక్కులు ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్టులు ఎక్కడికైనా వెళ్లి సమాచారం సేకరించే హక్కు ఉందని తెలిపారు. ఎమ్మెల్యేను ఎవరు ఇబ్బందులకు గురి చేయలేదని, ప్రజల్లో ఒక గందరగోళ వాతావరణం సృష్టించడానికి మీడియాను ప్రభుత్వ పనులకు, ప్రచారాలకు దూరంచేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. దీని వెనక ఎవరున్నారో, ఎవరు కథ నడిపిస్తున్నారో, ఆ వార్తలు రాసిన ఇద్దరు వ్యక్తులు ఎవరి మనుషులు అనేది అందరికీ తెలుసని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంటే అదో రాజభవనంగా మార్చుకొని కొందరు విలాసవంతమైన జీవితాలు గతంలో అనుభవించారని అన్నారు.

కానీ తమ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే శంకర్ పాలనలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతి పేదవాడికి అన్ని వర్గాలకు రాజకీయాలకు కచ్చితంగా అందరికీ ఆహానం ఉంటుందని అన్నారు. ప్రతినిత్యం ప్రజలు తమ పనుల కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తుంటారని అన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధి సమీక్షల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాలు, మేధావులు అందరినీ ఆహ్వానించి వారి సూచనలు, సలహాలు కూడా తీసుకున్న దాఖలాలు ఉన్నాయని అన్నారు. ఏడాదిలోనే 750 కోట్ల నిధులను తీసుకువచ్చి నియోజవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తుంటే ఎమ్మెల్యేపై , క్యాంపు కార్యాలయం, మీడియా ప్రతినిధులపై తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎవరు నిజమైన జర్నలిస్టులో ఎవరు నకిలీ జర్నలిస్టులో ఇక పోలీసు అధికారులు చూసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రఘునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, చెంది తిరుపతిరెడ్డి, శ్రీను నాయక్, అంబటి ప్రభాకర్, హుస్సేన్, దంగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఆమనగల్లులో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

### పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాఇభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 07): ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని నాలుగు జిల్లాలను పూర్తిస్థాయిలో సస్యశ్యామలం చేసే పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కార గ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి పేరును పెట్టాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద హైద్రాబాద్– శ్రీశైలం జాతీయ రహదారి పై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్, మార్కెట్‌కమిటి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు సల్పి కల్వకుర్తికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకు లు సూధిని జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. అలాంటి నేత పేరును సాగునీటి ప్రాజెక్టుకు నామకరణం చేసిన ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి డైరెక్టర్ వస్పుల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం.ఎ ఖలీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాదర్‌ఖాద్రి, ఎం.ఎ రహీం, ఖాదర్, శంకర్, పులికంటి మైసయ్య, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎంగలి ప్రసాద్, జగన్, ఎం.ఏ అలీం, కాలే మల్లయ్య, కొప్పు విజేందర్, శ్రీపాల్, అండెకర్ రాజశేఖర్, వాటర్ బాబా, సురేష్, నాజర్, మహేష్ ఫరీద్, మాసయ్య,, మల్లేష్ నాయక్, పూసల కృష్ణయ్య, సురేష్, నర్సింహ్మా, వెంకటేష్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పల్లె ప్రగతి పనులకు బీహార్ బ్లాక్ ప్రతినిధుల ప్రశంస

### – సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



బీహార్ ప్రజాప్రతినిధులతో సమావేశమైన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 07): తెలంగాణలో గత ప్రభుత్వం అమలుచేసిన పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామీణప్రాంతాలు అభివృద్ధి చెందాయని బీహార్ బ్లాక్ ప్రతినిధులు ప్రశంసించినట్లు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. ఈ మేరకు హైద్రాబాద్ రాజేంద్రనగర్ జాతీయ పంచాయతీరాజ్ అండ్ గ్రామిణాభివృద్ధి సంస్థలో గత నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాలలో రిసో ర్స్ పర్సన్‌గా తాను హాజరైనట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా బీహార్ బ్లాక్ స్థాయి ప్రజాప్రతి నిధులు, అధికారులతో సమావేశమై తెలంగాణలోని గ్రామప ంచాయతిలలో గత పాలకవర్గాలు పల్లే ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించి నట్లు తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, తడి చెత్త,పొడి చెత్త వేరు విధానం, ఇంకుడు గుంతల నిర్వహణ, పల్లెప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామ నిర్మాణాలు, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు తదితర అంశాలను వివరించడం జరిగిందని లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీహార్ బ్లాక్ స్థాయి ప్రజాప్రతినిధు లు, అధికారులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రత్యుష్ణ పట్నాయక్, ప్రోగ్రాం మేనేజర్ అరుణ్ రాజ్, బీహార్ బ్లాక్ ప్రతినిధులు పాట్నా నుండి జయా మాలా,దీపక్ జీ, శంకర్ మందాల్ జీ, రాజీవ్‌కుమా ర్, బీహార్ నుండి కార్యక్రమ కో ఆర్డినేటర్ శంకర్‌కుమార్ మండల్, దీపక్ కుమార్ మండల్ తదితరులు పాల్గొన్నారని లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు.

# నీటి సమస్యలపై అధికారులకు వినతి పత్రం



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 07)ః మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జలమండలి వారికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేకించి తొవ్విన హుడాకాలనీ, లాలమ్మ గార్డెన్ కూడలి, అంజలి గార్డెన్‌ల వద్ద రహదారుల నిర్వహణ సరిచేయాలి కాండిట్, సుందర్‌గార్డెన్ లీకేజులు సరిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో స్థానికులతో కలసి క ట్టుగా వెళ్లి జల మండలి అధికారులు, డి.ఈ, ఇ.ఈలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూపారెడ్డి, అందె లక్ష్మణరావు, గుట్టమీది నరేందర్, గొరికంటి విఠల్, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, కిరణ్, షేక్ ఆరిఫ్, ఆరిప్ మహమ్మద్, బొడ్డు శ్రీధర్, విజయలక్ష్మి, సుమ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్ర రాజకీయాలు చేస్తుంది...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 07)ః కాంగ్రెస్ కుట్ర రాజకీయాలు చేస్తుందని బి. శివకుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యర్తలు రౌడిల్లా వ్యవహరించి కార్యాలయంపై రాళ్లు, కర్రలతో దాడి చేయడంతో ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నాని రాజేంద్రనగర్ అసెంబ్లీ ఓబిసి కన్వీనర్ బి. శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బిజెపి ఆఫీసు గేటు మందు దాడికి పాల్పడ టం దుర్మార్గం అని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి రాజకీయాలకు మే పూర్తి వ్యతిరేఖం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కక్షపూరిత రాజకీయాలు పెరిగి పోయాయని ప్రజలు కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పె రోజులు దగ్గరపడ్డాయని అన్నారు.

# సమాజ భద్రత కోసం మేము సైతం

### సీసీ కెమెరాల ఏర్పాటుకు సీనియర్ జర్నలిస్టు ఆర్థిక సాయం



గ్రామదేవతల ఆలయాల వద్ద పట్టణ సీఐకి అమ్మవారి ప్రతిమను అందజేస్తున్న దృశ్యం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్(జనవరి 07): ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామంలోని దేవాలయాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించాలని గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ సింగారం సుదర్శన్ కోరిక మేరకు సీనియర్ జర్నలిస్టు శేరిబాయి గణేష్, అతని మిత్రుడు పెంటారెడ్డి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. మంగళవారం పట్టణ సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ బల్‌రాం నాయక్‌ల సమక్షంలో గ్రామంలోని పోచమ్మ, మైసమ్మ, హనుమాన్ దేవాలయాల వద్ద రూ.38 వేల రూపాయలతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని, ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రత పెరుగుతుందని అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, గుర్తు తెలియని అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే కెమెరాల ద్వారా వారిని గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇ.ప్రవీణ్ కుమార్, ఇ.నవీన్ కుమార్, టి.శ్రీనివాస్, సదుల రామప్ప, జి.విష్ణు, ఇ.విష్ణు, శశిధర్, ప్రశాంత్, ప్రభాకర్, శంకర్, సాయిలు, రాము, మల్లేష్, అమరేంధర్, హరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్టు శేరిబాయి గణేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## వికారాబాద్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో

# అందరి భాగస్వామ్యం ఉండాలి...

**వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07):వికారాబాద్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో అందరి భాగస్వామ్యం ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ తెలిపారు.మంగళవారం వికారాబాద్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపనపై మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, ఇంజనీయర్‌లు, వార్డు అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతనంగా రూపొందించబోయే వికారాబాద్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ కు అందరి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులకు ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా మాస్టర్ ప్లాన్ ఉండాలని ఆయన తెలిపారు. పారిశ్రామిక, స్మశాన వాటిక, గృహ అవసరాల కోసం జోన్లను గుర్తించే క్రమంలో కూడా ప్రజలకు ఆమోదయోగంగా ఉండాలని ఆయన సూచించారు. మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడేలా చూడాలని ఆయన తెలిపారు. మాస్టర్ ప్లాన్ కు సంబంధించి ప్రజల యొక్క అభిప్రాయాలను తీసుకొని కౌన్సిల్ లో అందరి ఆమోదంతో ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆయన సూచించారు. మాస్టర్ ప్లాన్‌లో ఎలాంటి సౌకర్యాలు కావాలో వ్రాతపూర్వకంగా సమర్పించాలని ఆయన తెలిపారు. మాస్టర్ ప్లాన్ లో ఎలాంటి పొరపాట్లు, తప్పులు జరగకుండా ఇంటి ఇంటి సామాజిక ఆర్థిక సర్వేలో భాగంగా ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో కౌన్సిలర్లు ఇచ్చిన సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో డిటిసిపి అదనపు డైరెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పోలీస్‌ల ఇసుక ట్రాక్టర్ల తనిఖీ

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 07): కాగ్న వాగు ఖాజాపూర్ నుండి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు అనుమతులు తీసుకొని 20 ట్రాక్టర్లు అనుమతులు లేకుండా కొనసాగడంతో డీఎస్పీ ఆదేశాల మేరకు తాండూర్ పోలీస్ స్టేషన్ నుండి ఇద్దరి కానిస్టేబుల్ గస్తీ నిర్వహించారు. రెవిన్యూ అధికారుల నుండి అనుమతి పొందిన ట్రాక్టర్లకు వాగులోకి వెళ్లడానికి అనుమతించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఒక ట్రాక్టర్ నైనా వాగులోకి వెళ్ళనివ్వలేదు. దీనితో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక బకాసురులకు చుక్కేదిరయ్యింది. ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో గ్రామస్తులు భయం ఆందోళనకు గురవుతున్నామని ఇలానే పోలీసు బందోబస్తు ఉంటే గ్రామస్తులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లదని పేర్కొన్నారు. ప్రతి టాక్టర్‌కు ఎన్ని టిప్పర్లు అనుమతి ఉంటే అన్ని టిప్పర్లు కొట్టాలని ఉన్నత అధికారుల ఆదేశాలతోనే మేము ఈ ట్రాక్టర్లను ఆపుతున్నామని పోలీసు సిబ్బంది పేర్కొన్నారు. ప్రతిరోజు పోలీసు సిబ్బంది ఇలానే ఉంటే మా గ్రామంలోకి అనుమతులు లేని ట్రాక్టర్లు రావని కోరుకుంటూ అతివేగంగా నడిపి ట్రాక్టర్ డ్రైవర్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రతిరోజు మా గ్రామంలో ఉన్న




ట్రాక్టర్లను తనిఖీ చేస్తున్న పోలీస్‌లు

ఇసుకను తరలించుకుంటూ పోతే మా పంట పొలాలకు మీరు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రజలు మా గ్రామంలో వ్యవసాయ పై ఆధారపడి బతుకుతున్న కుటుంబంలు అతికంగా ఉన్నాయని వీటిని గ్రహించి ప్రభుత్వ ఉన్నత అధికారులు మరల వేరొక స్థలం నుండి అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలి

**ఎంపీడీవో విశ్వప్రసాద్**



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 07): ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో విశ్వ ప్రసాద్ అన్నారు. మంగళవారం తాండూరు మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన వసతులతో పాటు నాణ్యమైన విద్యను భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం అందించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన చేశారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న ఆన్లైన్ తనిఖీలు సక్రమంగా చేస్తున్నారా గ్రామంలోని ప్రజల వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని కార్యదర్శులకు అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులతో విద్య బోధనపై వివరాలు అడిగి తెలుసుకుని విద్య బోధనపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

ధారూర్, మెజర్ న్యూస్ (జనవరి 07): ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కేరెల్లి గ్రామానికి చెందిన కావలి నవీన్ తండ్రి కావలి నరసింహులు ఫిర్యాదు ఏమనగా తన తండ్రి కావలి నరసింహులు తండ్రి బందయ్యా(48) ఈనెల 5 వ తేదీ నాడు ఉదయం అందాజ 11 గంటలకు యధావిధిగా తన వ్యవసాయ పొలానికి వెళ్తున్నట్టుగా చెప్పి ఇంటి నుంచి బయలుదేరి సాయంత్రం 6:00 దాటినా కూడా ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులంతా వారి బంధువుల వద్దకు కానీ మరి ఎక్కడికైనా వెళ్లి ఉంటాడని వెతకగా, ఎక్కడికి వెళ్ళలేదు అని తెలియడంతో ఈరోజు అనగా తేదీ మంగళవారం ఉదయం వ్యవసాయ పొలం వైపు కూడా వెతకగా దారిలో భావి వద్ద కావలి నరసింహులు చెప్పు కనబడడంతో బావిలోకి చూడగా, అందులో మరొక చెప్పు కనబడంతో ఈతగాల్ల సాయంతో బావిలో వెతకగా కావలి నరసింహులు మృతదేహం బయటపడింది. అయితే మృతుడు తరచూ మద్యానికి బానిసవ్వడంతో, ఆరోజు కూడా త్రాగిన మైకంలో వ్యవసాయ పొలానికి వెళుతూ ప్రవమాదవశాత్తు కాలుజారి బావిలో పడి చని పోంఞన ట్లుగా గుర్తించారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి ద ర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.



నర్సిములు

## మూడుచింతలపల్లి వ్యవసాయ భవనం ప్రారంభానికి ప్రముఖుల రాక

- విజయవంతం చేయాలి
- ఏఎంసి చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్



షామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 07): మూడుచింతలపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన వ్యవసాయదారుల సేవా సహకార సంఘం భవనం ప్రారంభోత్సవానికి నేడు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్య అతిథిగా శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ లు ఈ కార్యక్రమానికి ఉదయం 11 గంటలకు విచ్చేయనున్నారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మేడ్చల్ ఏఎంసీ చైర్మన్ నర్సింహులు యాదవ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి రైతులను, సంబంధిత అధికారులను పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని ఖండించిన మండల అధ్యక్షుడు బందయ్య



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07): బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ ముఖలు పాల్పడిన దాడి పట్ల చౌడాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బందయ్యా ఖండిస్తూ, తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ ఈ దాడికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వాహిస్తూ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయాలపై రాళ్లు, కోడిగుడ్లు వేయడాలు ప్రజాస్వామ్యంలో ఇది సమాజసం కాదని చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూర్ఖత్వాపు చర్య అని కాంగ్రెస్ పార్టీ మూకాలను బందయ్య హెచ్చరించారు. ఎవరైనా తప్పుడు వాక్యాలు చేసినట్లయితే ప్రజాస్వామ్యబద్ధంగా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని, అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించవచ్చు, అంతేకాని రాష్ట్రంలో అధికారం చేతిలో ఉంది అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడం దుర్మార్గమైన చర్యగా భావిస్తూ కార్యాలపై దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ మూకలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజలు బాధ్యతగా పన్నులు చెల్లించండి – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 07) : ప్రజలు ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆదాయ వనరుల పెంపుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విలీన గ్రామాలతో పాటు అన్ని వార్డులలో ఇంటి నంబర్లు లేని ఇండ్లు, వ్యాపార సముదాయాలు ఉండవద్దని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ రాక్ ఉడ్స్ పాఠశాల, శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలకు రీ అసెస్మెంట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, రెవెన్యూ అధికారులు కిరణ్, సాయి కిరణ్, వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ అధికారులు,
వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు, తదితరులు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం



మాట్లాడుతున్న చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి7): విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాదాచారులు రోడ్డు దాటేటపుడు జీబ్రా క్రాసింగ్ లైన్ వద్దనే రోడ్డు దాటాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ రోడ్డు దాటితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి, ట్రాఫిక్ ఏఎస్సై ఆశోక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో రౌడీ, గూండాల రాక్షస పాలన

- కాంగ్రెస్ గూండాలతో బీజేపీ కార్యాలయంపై దాడి
- దాడికి టీపీసీసీ పూర్తి బాధ్యత వహించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి7): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం అప్రజాస్వామికమైన చర్య అని బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజాపాలన కాదు ప్రజలపై దాడిచేసే పాలన అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నిజాస్వరూపం రోజురోజుకు ప్రజలకు అర్థమవుతుందన్నారు. తెలంగాణలో రౌడీలు, గూండాల రాక్షస పాలన నడుస్తుందన్నారు. కాంగ్రెస్ కిరాయి గూండాలతో దాడి చేసే సంస్కృతికి దిగజారిందన్నారు. కాంగ్రెస్ నీచా సంస్కృతి రాష్ట్రానికి సరైనది కాదన్నారు. రౌడీషీట్లను పొగుచేసుకుని గూండాలను ఉసగొల్పి బీజేపీ కార్యకర్తలు, బీజేపీ కార్యాలయంపై దాడికి పోవడం సిగ్గుచేటాన్నారు. ముందస్తు ప్రణాళికతోనే రాళ్లు, కోడి గుడ్లు, కర్రలు, ఇనుప రాడ్లను తీసుకువచ్చి బీజేపీ కార్యాలయంపై దాడులకు పాల్పడ్డారని, అడ్డుకున్న కార్యకర్తలను గాయపర్చారని మండిపడ్డారు. ఈ దాడికి టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలపై ముట్టడిపై పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్న ఎందుకు నిలువరించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంకు పోలీస్ యంత్రాంగం కొమ్ముకాస్తుందన్నారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

# చుక్కాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆహ్వానం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 07): మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఈ నెల 11వ తారీకు నుండి 15వ తారీకు వరకు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని చుక్కాపూర్ గ్రామ నాయకులు మంగళవారం ఆహ్వానించారు. ప్రీమియర్ లీగ్ సీజన్3 క్రీడలలో గ్రామానికి చెందిన క్రీడాకారులు 8 జట్లుగా ఏర్పడి పోటీ పడనున్నారని వారు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా గ్రామ, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాగుల శేఖర్ యాదవ్, మహమ్మద్ తాహెబ్, మద్దూరి నాగేష్, గుద్దేటి రవి, తవిటి యాదయ్య, కొప్పు మల్లేష్, గోసుల లక్ష్మణ్ యాదవ్, బత్తుల మహేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, ఆర్‌సి కన్వెన్షన్ ప్రొప్రైటర్ కాలూరి రామ చంద్రి, కాగుల శేఖర్ యాదవ్, గోసుల లక్ష్మణ్ యాదవ్, కొప్పు మల్లేష్, చలి చీమల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానిస్తున్న చుక్కాపూర్ గ్రామ నాయకులు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన డోకూరి


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

తలకొండ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 07): మండల పరిదిలోని మాధాయపల్లి గ్రామానికి చెందిన కొత్తూర్ చంద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం మృతి చెంద డం జరిగింది. చంద్రయ్య మృతి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మృతుని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 3వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, మది గట్ల యాదయ్య, తుడుం భాస్కర్, చిల్కం ఆంజనేయులు, చిల్కం రవి, ముదిగొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో మహిళ మృతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 07): అనుమానస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్‌కు చెందిన మొగులమ్మ, కృష్ణప్పలు భార్యభర్తలు. కాగా ఈ నెల 6 వ తేదీన రాత్రి మొగులమ్మ మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు.

# దేవునిపడకల్‌లో గోదాదేవి ధనుర్మాస వ్రతదీక్ష


ఆలయ ప్రాంగణం శుభ్రం చేయిస్తున్న కాడమోని శ్రీశైలం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 07): గత నెల 12వ తారీకు నుండి ఈ నెల 14వ తారీకు వరకు దేవుని పడకల్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించు గీదాదేవి ధనుర్మాస వ్రతదీక్షలో బాగంగా ఈ నెల 10వ తారీకు తెల్లవారు జాము వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా ప్రవేశ దర్శనము సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా గ్రామ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం మంగళవారం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో డోజర్‌తో శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, రావిచేడ్ జంగయ్య, కడమోని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో ఫార్మాసిటీ రైతుల ప్లాట్ల జాబితా

**కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 07): ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధం చేసింది. కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్, ఆకుల మైలారం, అన్నోజిగూడ, బేగరికంచ, ముచ్చర్ల, సాయిరెడ్డి గూడ,సార్లరావులపల్లి గ్రామాలలో సేకరించిన రైతుల భూములకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రైతులు జాబితాను చూసుకుని ఏమైనా అభ్యంతరాలు ఉంటే బుధవారం నుండి వారం రోజుల్లో లిఖిత పూర్వకంగా ఆర్డీవో కార్యాలయానికి తెలపాలని జగ దీశ్వర్‌రెడ్డి సూచించారు.

# విద్యార్థుల జీవితాలలో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ కళాశాల

- జాగృతి మహిళా కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- బీజేవైయం జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (జనవరి 07): ధన్యార్జనే ధ్యేయంగా ప్రైవేట్ కళాశాలలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని బీజేవైయం జిల్లా కార్యదర్శి ఎం.దేవేందర్ నాయక్ ఆరోపించారు. తుక్కుగూడ మున్సిపాటిటీలోని జాగృతి డిగ్రీ, ఇంటర్ కళాశాలలో అధ్యాపకులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మంగళవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ... విద్యార్థులకు సబ్జెక్ట్ అధ్యాపకులు లేక గత మూడు నెలలనుండి అవస్థలు పడుతున్నారని, యాజమా న్యం దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యార్థులు బోధించే అధ్యాపకులు లేక పరీక్షలలో ఫెయిల్ అయ్యారని విద్యార్థులు తమ గోడును వెల్లబుచ్చారని వివరించారు. యాజమాన్యం వెంటనే విద్యార్థుల సమస్యల పరిష్కరించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలసి కళాశాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇట్టి ఘటనపై జాగృతి కళాశాల యాజమాన్యంపై పోలీసులు సుమోట కేసు నమోదు చేయాలని దేవందర్ కోరారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 07): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో అంబేద్కర్ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో పాటు ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మెన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, ప్రవీణ్ యాదవ్, పాపిరెడ్డి, వైస్ చైర్మెన్ విజయబాబు, కౌన్సిలర్లు, అంబేద్కర్ యూనివర్సిటీ యోజన సంఘం సభ్యులు జీడీ క్రాంతి, నీరు స్వామి, నార్సింగి డైరెక్టర్ తలారిప్రేమ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యానికి నూతన అధ్యాయం

● మేడ్చల్ జిల్లాలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం ● ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం


మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.టి రఘునాథ స్వామి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07)ః మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లాలో మహిళల ఆరోగ్య పరిరక్షణలో కీలక అడుగుగా మొబైల్ మహిళా క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ను వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి మంగళవారం ప్రారంభించారు. ఉచిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలతో పాటు అవగాహన కార్యక్రమాలను అందించే ఈ యూనిట్, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ వారి సీఎస్సార్ కార్యక్రమంలో భాగంగా ఏఐజి(ఎఐజి) హాస్పిటల్స్‌తో కలిసి చేపట్టబడింది. ఈ కార్యక్రమం దుండిగల్ గగిల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడింది. డాక్టర్ టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ, మహిళల్లో అధికంగా కనిపించే రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా ఆరోగ్య రక్షణలో పెనుమార్పులు తీసుకురావచ్చని తెలిపారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంపై చైతన్యవంతులై, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి వైద్య సహాయాన్ని పొందాలని సూచించారు. ఏఐజి (ఎఐజి) హాస్పిటల్స్ బ్రెస్ట్ అంకాలజిస్ట్ డాక్టర్ ప్రగ్యా చిగురుపాటి ఈ మొబైల్ యూనిట్ రిమోటు ప్రాంతాల మహిళలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి దుండిగల్ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, కౌన్సిలర్ అరుణ నాగరాజు, ఇతర వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఈ యూనిట్ కొత్త ఆశలను నూరుస్తూ ఆరోగ్య పరిరక్షణలో కొత్త శకానికి నాంది పలుకుతోంది.

# యువత దేశభక్తిని అలవర్చుకోవాలి

● ఆధ్యాత్మికవేత భాస్కరయోగి
● ఎన్నారైకి యువ పురస్కారం అవార్డు అందజేత



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ భాస్కర్


ఎన్ఆర్ఐ రాఘవేందర్ రెడ్డికి పురస్కారం అందజేస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః స్వామి వివేకానంద స్ఫూర్తితో యువకులంతా ఉత్తమ గుణగణాలు టవర్చుకోవాలని తద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని సామాజిక వేత్త డాక్టర్ భాస్కర్ యోగి అన్నారు. డబ్బుతో సర్వస్వం దిగిరాదని, డబ్బు ఒక్కటే జీవితానికి ఆధారం కాదని సూచించారు. యువకులంతా డబ్బు వెంబడిపడి విలువలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో క్యాష్ మాత్రమే కాదు.. క్యారెక్టర్ కూడా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. సూటు బూటు వేసుకున్నంత మాత్రాన మనిషిలో క్యారెక్టర్ పెరిగిపోదని, పంచ కట్టులో భారతీయ సంప్రదాయం.. హైందవ జీవన విధానం దాగి ఉందని చెప్పారు. విదేశాలలో మేధావులను తయారు చేసే యంత్రాంగం కుట్టు మిషన్లు మాత్రమేనని అన్నారు. అంటే మనం ధరించే దుస్తులను బట్టి మేధావులుగా, ఉత్తములుగా చలామణి అవుతారని చెప్పారు. భారత దేశంలో మాత్రం ఆధ్యాత్మిక కేంద్రాల ద్వారానే ఉత్తములు తయారు అవుతారని వివరించారు. ముందుగా ప్రపంచ మహాసభలలో స్వామి వివేకానందుడు ధరించిన దుస్తులు చూసి ప్రపంచ మహాసభలలో ఎగతాళి చేశారని, తర్వాత అతని జ్ఞాన సంపదతో ప్రపంచం మొత్తం తలవంచిందని చెప్పారు. మంగళవారం సాయంత్రం కులక్ చర్ల మండలం ఘనాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలు నిర్వహించారు. పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి( పి ఎన్ పి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా భరతమాత, వివేకానంద చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. పి ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘువేంద్ర గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముక్ పగుడాకుల బాలస్వామి, ముఖ్య వక్త డాక్టర్ భాస్కర్ యోగిలు ఇద్దరు యువకులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ దేశాలకు విలువలను అందించిన సంస్కార జ్ఞానం భారతదేశంలో అపారంగా ఉందని పేర్కొన్నారు. విలువల విషయంలో నేడు ప్రపంచ దేశాలు భారత్ ను ఆదర్శంగా తీసుకొని జీవిస్తున్నాయని చెప్పారు. యువకులు వ్యక్తిగత సంస్కారం అలవర్చుకోవాలని.. అప్పుడే మన కుటుంబం, మన గ్రామం, మన సమాజం బాగుపడుతుందని వారు పేర్కొన్నారు. వివేకానంద జీవిత ఆశయాలు ప్రతి యువకుడు మార్గదర్శకాలుగా ఎంచుకోవాలని.. ఆయన జీవిత చరిత్ర పుస్తకాలను దిక్సూచిగా మలుచుకోవాలని చెప్పారు. ప్రతి మానవుడు సేవ భావం కలిగి ఉండాలని, ఇతరులు ఆపదలో ఉంటే ఆదుకునే గుణమే అన్నింటికంటే గొప్ప సంపద అని వివరించారు. మనం సంపాదించిన వ్యక్తిత్వము డబ్బు కన్నా చాలా విలువైనదని అన్నారు.

**ఎన్నారై కి యువ పురస్కారం అవార్డు అందజేతః**

ఈ సందర్భంగా వివేకానందుడి స్ఫూర్తి అందుకొని గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బుయ్యని రాఘవేంద్రారెడ్డి పలు ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు సహకారం అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల సందర్భంగా యువ పురస్కారం అందజేశారు. అమెరికాలో ఉంటున్న రాఘవేంద్రారెడ్డి తన సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు, గ్రామ అభివృద్ధికి కేటాయించడం శ్రీమంతుడు సినిమాలో హీరో ను తలపించే పాత్ర అని గ్రామస్తులు కొనియాడారు. పూలమాలవేసి, శాలువాతో సత్కరించి, వివేకానందుడి మెమొంటోను అందజేశారు. అదేవిధంగా వివిధ వేదికల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ.. ఆటపాటలతో అలరించిన శంకర్ కళాజాత బృందానికి ఉత్తమ అవార్డు అందజేశారు. అనంతరం సేవా పురస్కారం అందుకున్న రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సత్కారం తనపై బాధ్యత మరింత పెంచిందని సంతోషపడ్డారు. తాను సత్కారం కోసం సేవా కార్యక్రమాలు చేయడం లేదని, యువతను ప్రోత్సహించే విధంగా స్వామి వివేకానందుడి ఆశయాల విస్తరణ కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇకముందు కూడా తాను ఏ దేశంలో ఉన్న కూడా జాతీయ భావజాలం ఆధారంగా వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య గౌడ్, వార్ల ఆంజనేయులు, రాములు, రామచంద్రయ్య ,దండు ఆంజనేయులు, చంద్రలింగం, రాజేష్, శ్రీనివాస్, గాది మల్లేష్, విజయలక్ష్మి, వేణుగోపాల్ గౌడ్, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, నాయకులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుని పార్టీ నుంచి బహిష్కరించాలి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కనకం మొగులయ్య, ఆంజనేయులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః ఢిల్లీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ నాయకుడు రమేష్ బిద్దూరి, కాంగ్రెస్ పార్టీ అధినేత ఎంపీ ప్రియాంక గాంధీని ఉద్దేశపూర్వకంగా విమర్శించి ప్రియాంక గాంధీ బుగ్గల రోడ్లు వేస్తామని హేళన చేయడం దేశంలోని మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పిఎసిఎస్ చైర్మన్ కనక మొదలయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కుల్కచర్ల మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడడం జరిగింది. మహిళల పట్ల బిజెపి పార్టీ చిన్నచూపు చూడడం సరి అయింది కాదని అన్నారు. ఇప్పటికైనా పార్టీ శ్రేణులు టి నుండి బహిష్కరించాలని ఏమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కో–ఆపరేటివ్ సొసైటీలు ఆధారం

● డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి


ఒరిస్సా రాష్ట్ర కో–ఆపరేటివ్ సొసైటీల ఉన్నత అధికారులతో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 07)ః రైతుల సంక్షేమానికి కో–ఆపరేటివ్ సొసైటీలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని డిసిఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి అన్నారు. నాబార్డ్ ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కో–ఆపరేటివ్ ఉన్నతాధికారుల బృందం మంగళవారం శామీర్ పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కో–ఆపరేటివ్ సొసైటీలు అభివృద్ధికి కృషి చేస్తున్నదని వివరించారు. ఈ సొసైటీల ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించడం, పండించిన ధాన్యాలు, కూరగాయల కొనుగోలు వంటి కార్యక్రమాల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను సాధించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఒరిస్సా రాష్ట్రంలో కూడా కో–ఆపరేటివ్ సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తామని అక్కడి ఉన్నతాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరిస్సా కో–ఆపరేటివ్ ఉన్నతాధికారులు, శామీర్ పేట సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మధుకర్ రెడ్డి

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 07)ః మండలం పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం ఉదయం డౌలాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. దౌలాపూర్ గ్రామానికి చెందిన వడ్డే భీములు (17) గ్రామ సమీపంలో పంట పొలంలో వేపచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. గత కొన్ని రోజుల నుండి మద్యానికి బానిసై ప్రవర్తన మార్చుకోవాలని తల్లిదండ్రులు హెచ్చరించిన ప్రవర్తన మారాక పోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి వడ్డే వెంకటయ్య తెలిపారు. తాండూరు జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరి తెలిపారు.

# విద్యార్థులు చిన్నతనం నుండే పోస్టల్ స్టాంప్‌పై అవగాహన కలిగి ఉండాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07): విద్యార్థులు చిన్నతనం నుండే పోస్టల్ స్టాంప్‌లపై అవగాహనా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మునిసిపల్ లోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజులపాటు జరిగే ప్రత్యేక స్టాంపుల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....జనవరి 7 నుంచి 9వరకు అనంతగిరి ఫెక్స్ పేరిట తపాలా శాఖ ప్రత్యేక స్టాంపుల ప్రదర్శనను నిర్వహిస్తుందని, జిల్లాలో మొట్టమొ దటి సారిగా ఫిలాసఫీ ఎక్స్ బిషన్ మూడు రోజుల పాటు ఏర్పాటు చేయడము జరిగిందని, ఎస్ఎ రైటింగ్,క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగము చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నిత్య విద్యార్థులే, నేను కూడా నిత్య విద్యార్థి మాదిరి తెలుగు, కన్నడ భాషలు నేర్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను,మొదటగా సంస్కృతం నేర్చుకొన్నాను అని తెలిపారు.సికింద్రాబాద్ డివిజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోస్టల్ శాఖ వారి అనంతగిరి పేక్స్ పేరిట కార్యక్రమం ఎన్నో విషయాలు నేర్పిస్తుందని అన్నారు. నా పదవ తరగతిలో వున్నప్పుడు మా పెదనాన్న ఇళ్ళు ఖాళీ చేసే సమయం లో వారి దగ్గర ఒక పుస్తకం చూసి ఆశ్చర్య పోయాను, ఆ పుస్తకం లో దాదాపు 100 స్టాంప్ లు చూసి ఎన్నో విషయాలు అవగాహనా తెచ్చుకోడానికి 30 నుండి 40 రోజుల వరకు సమయం పట్టిందని , నా చిన్నతనంలో సంవత్సరములో రెండు సార్లు పోస్ట్ కార్డు, స్టాంప్ చూసే వాడినని, ఒకటి రక్ష బంధన్, రెండు దసరా పండుగలకు మా బంధువుల నుండి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టల్ కార్డ్స్ వచ్చేవని, అప్పటికి ఇప్పటికి చాలా మార్పులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు అందరు చిన్న తనం నుండే పోష్టల్ స్టాంపుల పై పూర్తి అవగాహనా కలిపించుకోవాలని, అందరు ఇలాంటి కార్యక్రమాలు వీక్షించి, మీతోటి వారికి అందరికి తెలిపి ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అనంతగిరి ఫెక్స్ లోగో తపాలా శాఖ అధికారులతో కలసి ఆవిష్కరణ చేశారు. తదుపరి గత కొంత కాలం నుండి సేకరించి ఏర్పాటు చేసిన ఫిలాసఫీ ఎక్స్ బిషన్ను తిలకించారు.ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఎం బి.ప్రసాద్,శ్రీనివాస్, పోస్టల్ శాఖ సిబ్బంది కేశవా రెడ్డి, న్యు గీతాంజలి, మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్లపై కేసు నమోదు



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ ఆఫీసర్ రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఐదుగురు ఆర్ఎంపీ డాక్టర్ల పై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ ఆఫీసర్ రాము ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా గతంలో మండల కేంద్రంలో మెడికల్ కౌన్సిల్ వారు ప్రవేట్ క్లినిక్ లను తనిఖీ చేసి మండల కేంద్రంలో మెడికల్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా సొంత ఆస్పత్రులు నిర్వహిస్తూ, ఆర్ఎంపీలుగా వైద్య సలహాలు ఇవ్వాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా ఎంబిబిఎస్ డాక్టర్ల మాదిరిగా చికిత్సలు చేస్తున్న ఐదుగురు ఆర్ఎంపీలు 1) మీర్ ఇషాక్ అలీ, 2) పత్తి అనిల్ కుమార్, 3) అశోక్ కుమార్, 4) మహమ్మద్ ఆజాం, 5) సునీల్‌ల పైన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.




# సమాజ భద్రత కోసం మేము సైతం

**● సీసీ కెమెరాల ఏర్పాటుకు సీనియర్ జర్నలిస్టు షేరిబాయి గణేష్ ఆర్థిక సాయం**



గ్రామదేవతల ఆలయాల వద్ద పట్టణ సీఐకి అమ్మవారి ప్రతిమను అందజేస్తున్న దృశ్యం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్(జనవరి 07): ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామంలోని దేవాలయాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించాలని గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ సింగారం సుదర్శన్ కోరిక మేరకు సీనియర్ జర్నలిస్టు శేరిబాయి గణేష్, అతని మిత్రుడు పెంటారెడ్డి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. మంగళవారం పట్టణ సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ బల్‌రాం నాయక్‌ల సమక్షంలో గ్రామంలోని పోచమ్మ, మైసమ్మ, హనుమాన్ దేవాలయాల వద్ద రూ.38 వేల రూపాయలతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని, ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రత పెరుగుతుందని అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, గుర్తు తెలియని అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే కెమెరాల ద్వారా వారిని గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇ.ప్రవీణ్ కుమార్, ఇ.నవీన్ కుమార్, టి.శ్రీనివాస్, సదుల రామప్ప, జి.విష్ణు, ఇ.విష్ణు, శశిధర్, ప్రశాంత్, ప్రభాకర్, శంకర్, సాయిలు, రాము, మల్లేష్, అమరేంధర్, హరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్టు శేరిబాయి గణేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# ట్రాన్స్ఫార్మర్‌ను తొలగించాలని నిరసన

**● బాలాజీ నగర్ ఇంటి పక్కన ఉన్న నూతన ట్రాన్స్ ఫార్మాన్ తొలగించాలని విద్యుత్ ఇంజనీర్ వినతి**



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 07): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్లోని బాలాజీ నగర్ కాలనీలో ఇండ్ల మధ్యలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ ఫార్మర్ తొలగించాలని కాలనీకి చెందిన మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంగళవారం నాడు ఏ జీ ఆర్ ,బాలాజీ నగర్ కాలనీ వాసులు శ్రీరాములు ప్రేమ్ రాజ్ ,రమేష్ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా సర్కిల్ విద్యుత్ ఏ ఈ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ... ఇంటి పక్కల ట్రాన్స్ఫార్మర్ పెట్టడం వల్ల ఇంట్లో ఉన్న చిన్న పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత వారం రోజుల క్రిందట ఇంటి పక్కనే కరెంట్ షాక్ సర్క్యూట్ కు గురై ఇల్లు దగ్ధమైందని పేర్కొన్నారు. ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తే ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని జీవించాల్సి పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ ట్రాన్స్ఫార్మ ఇక్కడి నుండి తొలగించాలని కాలనీ మహిళలు కోరారు. కావాలని ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని బాలాజీ నగర్ కాలనీవాసులతో పాటు చిన్నారులతో కలిసి మహిళలు నిరసన తెలియజేశారు.

# నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 07) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తానని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో రూ.5.60 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. 6,9, 10,11,13,15,18 వ వార్డులలో వైకుంఠ ధామాలు, కమ్యూనిటీ హాళ్లు, మోడ్రన్ లైటింగ్, డివైడర్, సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన ఎజెండా అని తెలిపారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తున్నానని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయ్, నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ చైర్మెన్ కోట వేణుగౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ చైర్మెన్ తలారి మల్లేష్, కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్, కే.లక్ష్మీ ప్రవళిక కిరణ్, గోపాల సునిత, గణేష్‌కుమార్, గున్నాల అమరేందర్‌రెడ్డి, లంకల పద్మ, కోటిగారి ఉషారాణి, కుతాటి నరేష్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, డీఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బడి బయటి పిల్లలను చేరదీయండి

● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ● ఆపరేషన్ స్మైల్-11 ప్రారంభం ●1 నుండి నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్-చీఎ కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని, బాలల రక్షణ, భద్రత, విద్యా హక్కులపై పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా బాల కార్మికులుగా మారుతున్న పిల్లలను బడిలో చేర్పించడం సమాజ బాధ్యత అని తెలిపారు. జనవరి 1 నుండి 31 వరకు కొనసాగనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో వివిధ విభాగాలు కలిసి పనిచేస్తూ బాలల హక్కులను పరిరక్షించాలన్నారు.

**కార్యక్రమ లక్ష్యాలు:**

1. బాలల రక్షణ: పిల్లల హక్కులను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు.



2. తనిఖీలు: రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, హోటళ్లు, ఫ్యాక్టరీలలో తనిఖీలు నిర్వహించడం.
3. బాల కార్మికుల విముక్తి: అక్రమ రవాణా, బాల కార్మికుల పునరావాసం.
4. చట్టపరమైన చర్యలు: బాలల పని తీసుకుంటున్న యజమానులపై చర్యలు.

జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు సమగ్ర చర్యలు అవసరమన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు రామ్మోహన్ మాట్లాడుతూ.. జనవరి నెలలో 24/7 అందుబాటులో ఉండి, బాలల రక్షణకు సహాయపడతామని పేర్కొన్నారు.

**ముఖ్యమైన వ్యవస్థల భాగస్వామ్యం:**

ఈ కార్యక్రమంలో సైబరాబాద్, రాచకొండ పోలీస్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ నాగమణి, చైల్డ్ లైన్ 1098 ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. పిల్లల రక్షణే లక్ష్యం, విద్యా హక్కులపై దృష్టి: ఈ కార్యక్రమం ద్వారా పిల్లల హక్కులను పరిరక్షిస్తూ, వారి భవిష్యత్తుకు మార్గం సుగమం చేయడమే ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

● బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్త



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ మాయ మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుందన్నారు. ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ. 15000 ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచిన రైతు బంధు ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ. 15000 ఇవ్వాలని, రూ. 12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు. రైతు బందుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఏగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని బిఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీ లు ప్రభుత్వం నెరవేరుస్తామని చెప్తున్న 6 గ్యారంటీలలో కాంగ్రెస్ చేసేది 6 గ్యారంటీ లో ఉన్న సబ్ గ్యారంటీ లు మాత్రమే నెరవేర్చి అన్ని చేశామని చెప్పడం విడ్డూరమన్నారు.

## తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజకీయ నేతలు



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 07)ః మండలం హైదరాబాద్ లోని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసి ఈ నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో ప్రజలకు మంచి చేస్తూ, సంక్షేమ పథకాలు అర్హులకు అందజేస్తూ తాండూరు నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతూ దేవుని ఆశీస్సులతో అభివృద్ధిపథంలో ముందుకు సాగాలని మనసారా కోరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన యాలాల మండల్ మాజీ వైస్ ఎంపీపీ పసుల రమేష్ వికారాబాద్ జిల్లా మాజీ కో-అప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబ, డైరెక్టర్ మేకల రాజు తిమ్మాయిపల్లి హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగానిబాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు మహిళల పట్ల చిన్నచూపు చూడటం తగదు

● రమేశ్ బిధూరి వెంటనే క్షమాపణ చెప్పాలి

● యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు



కొడంగల్, జనవరి 7 (మేజర్ న్యూస్): బీజేపీ నాయకులు మహిళల పట్ల చిన్న చూపు చూడటం తగదని యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు అన్నారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నాయకుడు రమేశ్ బిధూరి చేసిన వ్యాఖ్యలను మంగళవారం ఆయన ఖండించారు. దేశ వ్యాప్తంగా బీజేపీ నాయకులు మహిళల పట్ల చిన్న చూపు చూస్తున్నారని మండిపడ్డారు. ప్రియాంకగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరిని బీజేపీ సస్పెండ్ చేయాలన్నారు. ఇలాంటి వారికి టికెట్‌లు ఇస్తే మహిళలు స్వేచ్ఛగా, నిర్భయంగా తిరగగలరా అని ప్రశ్నించారు.

## నాగిశెట్టిపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

● ఏఎంసీ చైర్మన్ నర్సింహులు



హకీంపేట్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

యాదవ్ శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 07)ః మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామానికి నడుస్తున్న ఆర్టీసీ బస్సు సమయాల్లో మార్పులతో పాటు, నాగిశెట్టిపల్లి గ్రామానికి కొత్త ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మంగళవారం హకీంపేట్ డిపో మేనేజర్ భవభూతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాల దృష్ట్యా బస్సు సౌకర్యం అత్యవసరమని, హకీంపేట్ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టిపల్లి మాజీ సర్పంచ్ కృపాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్ రెడ్డి, పొన్నాల్ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే.అరుణను సన్మానించిన బీజేపీ నాయకులు



కొడంగల్, జనవరి 7 (మేజర్ న్యూస్):

కొడంగల్ మున్సిపాలిటీలో మంగళవారం అమృత్ 2 పథకం కింద మంజూరైన రూ. 4.50 కోట్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన పాలమూర్ ఎంపీ డీకే.అరుణను బీజేపీ నాయకులు సన్మానించారు. పార్టీ నాయకులు సర్వేశ్వర్, కరాటే శ్రీనివాస్, సాయికుమార్, ప్రవీణ్, పాండురంగ, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, బంటు రమేశ్ తదితరులు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.

## బడెంపల్లిలో పాఠశాలలో నాగుపాము కలకలం



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 07)ః దోమ మండల పరిధిలో ని బడేంపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలు భోజనం చేస్తున్నారు. అనుకోకుండా చెట్టు పైనుండి పిల్లల మధ్యలో పాము కింద పడింది కిందపడి వెంబడి మర్రి చెట్టు తొర్రలోకి వెళ్లిపోయింది. అది గమనించిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పాఠశాల బృందం గ్రామ మాజీ సర్పంచ్ కవిత శ్రీనివాస్ రెడ్డి కి సమాచారం అందివ్వడంతో వెంబడే స్నేక్స్ నేచర్‌కు సమాచారం అందించారు. ఆయన అక్కడికి వచ్చి పట్కరతో ఆ నాగుపాముని పట్టుకున్నారు. అప్పుడు పాఠశాలలో భయాందోళనల ఉన్నటువంటి పిల్లలంతా ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యా రంగాభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు హై బిజ్ టీవీ పురస్కారం

● ఘనంగా హై బిజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ముఖ్య అతిథిగా హాజరైన శాంతా బయోటెక్ ఎం.డి వరప్రసాద్ రెడ్డి




దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 07)ః తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ జిల్లా నుంచి ఉత్తమ ప్రభుత్వ స్కూల్ కు అవార్డు అందజేత ఇందులో భాగంగానే దోమ మండలపరిధిలోని బొంపల్లి పాఠశాలకు ఈ అవార్డు రావడం జరిగింది. దోమ మండల విద్యాధికారి,బొంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వెంకట్ ఈ అవార్డు ను స్వీకరించడం జరిగింది. ఈ అవార్డ్ దోమ మండలపరిధిలోని బొంపల్లి పాఠశాలకు ఎంపిక చేసిన వికారాబాద్ డి ఈ ఓ మేడం కి దోమ మండల విద్యాధికారివెంకట్‌కు దోమ మండల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ హెచ్.ఐ.సి.సి వేదికగా కార్యక్రమ నిర్వహణ,60 కి పైగా పురస్కారాలను అందజేశారు.హైదరాబాద్, 2025 జనవరి-7: విద్యా రంగాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలకు హై బిజ్ టీవీ సముచిత గౌరవాన్నికల్పించింది.ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డులతో ఘనంగా సత్కరించింది. హై బిజ్ టీవీ వరుసగా రెండో ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం అని తెలిపారు.